● అ'పూర్వ' సమ్మేళనం

సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులంతా (2009-10లో ఎస్సెస్సీ బ్యాచ్) ఆదివారం ఒకే చోట సమావేశమయ్యారు. విద్యార్థులంతా కలిసి గతంలో పాఠశాలలోని తరగతి గదులలో జరిగిన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వేదికపై ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. రోజంతా ఆడిపాడి ఉత్సాహంగా గడిపారు. -కోనరావుపేట, ఫిబ్రవరి 4

కరాటే, కుంగ్‌ఫూ టోర్నమెంట్‌లో విద్యార్థుల ప్రతిభ

మెడల్స్ సాధించిన విద్యార్థులతో మాస్టర్స్

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 4: బెల్లంపెల్లి పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో విక్టిరీ షోతో కన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన టోర్నమెంట్‌లో వేములవాడకు చెందిన 25 మంది విద్యార్థులు ప్రతిభ చూపారని కరాటే, కుంగ్‌ఫూ మాస్టర్ గగ్గరి దివ్య తెలిపారు. సీనియర్స్ విభాగంలో లత, ప్రసన్న, జెస్సికా, విఘ్నేష్, చరణ్, జూనియర్ విభాగంలో సాయితేజ, హిరణ్, అర్జన్, సిద్ధాంత్, మన్విత, శరత్, చంద్ర, హంసిని, అశ్విత, గ్రేష్మిత, శ్రీనిత్య, అశ్విత, చరణ్, ప్రణయ్, రుత్విక, ఆగస్త్య, సాయి, విశ్వతేజ, నిత్యానందిని, చైతన్య, రోషిణి, జెషిక పాల్గొని గోల్డ్, సిల్వర్, బ్రాన్స్ మెడల్స్ సాధించినట్లు మాస్టర్ దివ్య తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థులను గ్రాండ్ మాస్టర్ అమిత్, శ్రీనివాస్, ప్రసాద్, వెంకటేశ్, సురేష్, విష్ణు, లత అభినందించారు.

ఎల్లమ్మ సాహిత్య పురస్కారానికి
'రెప్పవాలని రాత్రి'

రచయత వంశీకృష్ణ

రంగినేని ఎల్లమ్మ పురస్కారానికి ఎంపికైన కవితా సంపుటి

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 4(నమస్తే తెలంగాణ): రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కారానికి 'రెప్పవాలని రాత్రి' కవితా సంపుటి ఎంపికైంది. సిరిసిల్లకు చెందిన రంగినేని సుజాత మోహన్‌రావు తన తల్లి ఎల్లమ్మ పేరిట జాతీయ స్థాయిలో ఏటా పురస్కారాలు ఇస్తున్నారు. సాహిత్యంపై ఉన్న మక్కువతో ఆయన ఈ పురస్కారాలను ప్రదానం చేస్తున్నారు. 2023 సంవత్సరానికి గానూ వచ్చిన కవితా సంపుటిలో 'రెప్పవాలని రాత్రి' ఎంపికైనట్లు కన్వీనర్ మద్దికుంట లక్ష్మణ్ తెలిపారు. వరంగల్ జిల్లాకు చెందిన రచయితకు మార్చిలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రూ.25వేల నగదు, అవార్డు అందజేయనున్నట్లు ఆయన చెప్పారు.

సర్పంచుల సేవలు అభినందనీయం

- పదవులు లేకున్నా.. ప్రజా సేవలో ఉండడం గొప్పతనం
- రానున్న రోజుల్లో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- మాజీ ఎంపీ వినోద్‌కుమార్



మాజీ సర్పంచుల ఆత్మీయ సత్కారంలో మాజీ ఎంపీ వినోద్‌కుమార్, కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, ఫిబ్రవరి 4: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో గ్రామాల్లో ప్రజలకు సర్పంచులు అందించిన సేవలు అభినందనీయమని కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్ కొనియాడారు. పదవులు లేకున్నా.. ప్రజాసేవలో ఉండడం గొప్పతనమని.. రానున్న రోజుల్లో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. గజసింగవరంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ఆధ్వర్యంలో మండల మాజీ సర్పంచులు, పాలకవర్గ సభ్యులకు ఆత్మీయ సత్కార కార్యక్రమానికి ఏర్పాటు చేయగా, మాజీ ఎంపీ వినోద్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో సర్పంచులు అందించిన సేవలు చిరస్థాయిలో నిలుస్తాయన్నారు. గ్రామాల్లో పల్లెపార్కులు, సీసీ రోడ్లు, మురుగుకాలువలు, హరితహారం, వైకుంఠధామాలు, బతుకమ్మ ఘాట్లు, చెరువుల మరమ్మతులు, తదితర నిర్మాణాలు చేపట్టి స్వరాష్ట్ర పునర్నిర్మాణంలో పాలుపంచుకున్న మీ సేవలను ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. అంతకు ముందు కొండూరి రవీందర్‌రావు మండల మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను సన్మానించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహకారంతో పల్లెలను ప్రగతి బాటలో నడిపిస్తూ, మీ సేవలు చిరకాలం గుర్తుండేలా చేశారని, రానున్న రోజు ల్లో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవాలని కొండూరి సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, హన్మంతరెడ్డి, రాజేందర్, కమ్మరి రాజారాం,సదాశివరెడ్డి పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడ: ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో ఏగిన మురళి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సత్రం అధ్యక్షుడు బుస్స శ్రీనివాస్

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 4: అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజపల్లిలో రజక సంఘ భవనాన్ని ప్రారంభించి, మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో ప్రజలందరికీ సమన్యాయం కల్పించడంతో ప్రాధాన్యత ఇస్తామన్నారు. గ్రామంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రజక సంఘ భవనాన్ని ప్రారంభించారు. ఇక్కడ కౌన్సిలర్ సంగ హన్మవ్వ, వేములవాడ పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, రజక సంఘం అధ్యక్షులు లింగంపల్లి గంగయ్య, వనపర్తి మహేందర్, దశరథం, లింగయ్య, లక్ష్మీరాజం, అంజయ్య, నాయకులు సంగ స్వామియాదవ్, సదానందం, రాజేశం, కిరణ్, మనోజ్, తదితరులు ఉన్నారు. అలాగే వేములవాడ పట్టణానికి చెందిన రుద్ర చిట్‌ఫండ్ వారు రూపొందించిన క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఇక్కడ డైరెక్టర్ మాదిరెడ్డి వెంకటరమణరెడ్డి, మాజీ కౌన్సిలర్ తూం మధు, ఇల్లంతకుంట గణేశ్, కొడం గంగాధర్ తదితరులు ఉన్నారు.

సామాజిక సేవకు గుర్తింపు

వేములవాడ, ఫిబ్రవరి 4: సామాజిక సేవకు తగిన గుర్తింపు ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు దివంగత ఏగిన మురళి కాంస్య విగ్రహాన్ని నిత్యాన్నదాన సత్రం ఆవరణలో ఆదివారం ఆవిష్కరించి, మాట్లాడారు. 37 ఏండ్ల క్రితం సత్రం నిర్మించి వేలాది మందికి అన్నదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఇక్కడ వాసవీ ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు బుస్స శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు రేణికింది శ్రీనివాస్, నాయకులు ఏగిన శ్రీనివాస్, దశరథం, కిషన్, కట్కూరి శ్రీనివాస్, నగుబోత్ రవి, కొత్తపల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 4: క్రీడలు శారీరక ధృఢత్వంతోపాటు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. తంగళపల్లి మండలం రాళ్లపేటలో ఏర్పాటు చేసిన ప్రీమియర్‌లీగ్ క్రికెట్ పోటీలను ఆ యన ప్రారంభించారు. అనంతరం ఫ్రెండ్ క్లబ్ అధ్యక్షుడు ఎడమల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో విప్‌ను సన్మానించారు. ఇక్కడ సభ్యులు సామల గణేశ్, శంకర్, శ్రీనివాస్, భూపతి, శివప్రసాద్,రాజు, సత్యనారాయణరెడ్డి, చందు, తదితరులు ఉన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఇంపాక్ట్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట్రావు

వేములవాడ, ఫిబ్రవరి 4: వేములవాడలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల కళాశాల విద్యార్థినులకు ఇంపాక్ట్ డైరెక్టర్ కుతాడి తిరుపతి ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ నిర్వహించారు. సమయాన్ని జీవితంలో సరైన పద్ధతిలో వినియోగించుకోకుంటే ఎదురయ్యే సమస్యల గురించి ఇంపాక్ట్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట్రావు వివరించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ శ్యామల, ఇంపాక్ట్ డైరెక్టర్లు కుతాడి తిరుపతి, సాయిబాబు ఉన్నారు.

లక్ష్యసాధనకు కృషి చేయాలి

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 4: విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యం ఏర్పాటు చేసుకొని వాటి సాధన దిశగా అడుగులు వేయాలని మోటివేషనల్ స్పీకర్ ఎర్ర ప్రవీణ్ సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నెహ్రూనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలి. భవిష్యత్ కార్యచరణ అనే అంశాలపై అవగాహన కల్పించారు. కష్టపడి చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఇక్కడ హెచ్ఎం భాగ్యరేఖ, ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రావు, తదితరులు ఉన్నారు.

ప్రతిభకు అవార్డు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 4: మండల కేంద్రానికి చెందిన కార్వింగ్ కళాకారుడు, శ్యామంతుల అనిల్, పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేశ్‌కు యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ, విశ్వకర్మ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమకొండ టీఎన్జీవో భవన్‌లో జాతీయ అవార్డులు అందించారు. ఆదివారం వారి సేవలను కొనియాడి శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందించారు.

హనుమాన్ మందిరంలో సత్సంగ్

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 4: జిల్లా కేంద్రంలోని బీవైనగర్ హనుమాన్ ఆలయంలో ఆదివారం చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో సత్సంగ్ కార్యక్రమం నిర్వహించారు. చిన్మయ మిషన్(కరీంనగర్) స్వామి అక్షయచైతన్య హాజరై ప్రవచనాలను బోధించారు. అనంతరం భజనలు, కీర్తనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఇక్కడ సజ్జనం శ్రీనివాస్, లకావత్ మోతీలాల్, నల్ల సత్యనారాయణ, కొక్కుల రాజేశం, మేర్గు మల్లేశం, కమలాకర్, మల్లేశం ఉన్నారు.

జాతరను పురస్కరించుకొని వేలం

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 4: సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని జాతర ప్రాంతంలో లడ్డు, బెల్లం, కొబ్బరికాయల షాపుల నిర్వహణకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాలు ఈనెల 21 నుంచి24 వరకు జరుగుతాయని తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు సోమవారం సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాల కమిటీ వద్ద సంప్రదించాలని సూచించారు.

గిరిజన రైతుపై ఎలుగుబంటి దాడి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 4: దేవునిగుట్టతండాకు చెందిన గుగులోత్ హరిలాల్‌పై ఎలుగుబంటి దాడి చేయగా, ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. హరిలాల్ పశువులను మేపేందుకు అటవీ ప్రాంతానికి వెళ్లగా, ఎలుగుబంటి దాడి చేసింది. అపస్మారక స్థితిలో పడిఉన్న బాధితుడిని స్థానికులు మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 4: బండలింగంపల్లికి చెందిన షేక్‌అహ్మద్ అదే గ్రామానికి చెందిన మహ్మద్ అలీమాపై దాడి చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మహ్మద్ అలీమాకు షేక్‌అహ్మద్ కుటుంబానికి కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. అదే కోపంతో శనివారం అలీమాపై అహ్మద్ అసభ్యకరంగా సోషల్ మీడియాలో వాయిస్ మెసేజ్ పెట్టాడు. ఇదే విషయాన్ని అలీమా తన కొడుకుతో కలిసి అహ్మద్‌ను అడిగేందుకు వెళ్లగా, సలాకతో అలీమాను కొట్టగా గాయపడింది. ఈ మేరకు ఆమె ఠాణాలో ఫిర్యాదు చేయగా అహ్మద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట, ఫిబ్రవరి 4: కొలనూర్ గ్రామంలో పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాజుల రమేశ్, గౌరవాధ్యక్షుడిగా దాసరి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడిగా ఇమ్మడిశెట్టి జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా గాజుల రాజేశం, కోశాధికారి ఇమ్మడిశెట్టి సుదర్శన్, కార్యవర్గ సభ్యులుగా ఆడెపు మల్లేశం, గాజుల రాజు, మద్దిరాల లక్ష్మణ్, ఇమ్మడిశెట్టి రవి, గోషిక కమల, ఆడెపు సుగుణ ఎన్నికయ్యారు.

6న మహా శివరాత్రి జాతరపై సమన్వయ సమావేశం

రాజన్న ఆలయంలో మార్చి 7 నుంచి 9వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహించే మహా శివరాత్రి జాతరపై కలెక్టర్ అనురాగ్ జయంతి ఆధ్వర్యంలో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఆలయ ఓపెన్ స్లాబ్‌పై ఉదయం 10.30 గంటలకు నిర్వహించే సమావేశానికి అధికారులు హాజరు కావాలని సూచించారు.

విందుకు వచ్చి అనంత లోకాలకు..

- రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

వేములవాడ, ఫిబ్రవరి 4: విందు కోసం వచ్చి అనంత లోకాలకు వెళ్లిన సంఘటన ఆదివారం వేములవాడ పట్టణంలో చోటుచేసుకుంది. వేములవాడ పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన వావిలాల ప్రమోద్, వావిలాల తేజాల కుటుంబాలు ఫాజుల్ నగర్ కొండపోచమ్మ వద్ద వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో విందు భోజనం చేసేందుకు జగిత్యాలకు చెందిన మహేశ్ కూడా పిలువగా వచ్చి హాజరై దావత్ ముగించుకొని తిరిగి వేములవాడకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా ప్రమాదవశాత్తు బాలానగర్ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల వద్ద డివైడర్ ను ఢీకొట్టారు. దీంతో ముగ్గురికి తలకు తీవ్రగాయాలు కాగా జగిత్యాలకు చెందిన మహేశ్ (25) మృతి చెందగా ప్రమోద్, తేజాల పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ తరలించారు.

ధర్మపురిలో భక్తుల రద్దీ

ధర్మపురి, ఫిబ్రవరి 4: ధర్మపురి లక్ష్మీనర్సింహ స్వామివారి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొన్నది. ఆదివారం సెలవు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి చేరుకున్న భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు జరిపించుకున్నారు. అనంతరం లక్ష్మీనర్సింహస్వామివారి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో భక్తులు స్వామివార్లను దర్శించుకొని పట్టెనామాలు, కోరమీసాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కేక్ కట్‌చేసి.. స్వీట్లు పంచి..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీర్వాదం తీసుకుంటున్న సంతోష్ గౌడ్

ముస్తాబాద్, ఫిబ్రవరి 4: గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు ఈడుగురాళ్ల సంతోష్‌గౌడ్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. వేడుకల్లో యువ పార్టీ శ్రేణులు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచి అభినందనలు తెలిపారు. తన పుట్టిన రోజున హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీర్వాదం పొందడం ఆనందంగా ఉందని సంతోష్‌గౌడ్ తెలిపారు.

వేములవాడలో 2కే రన్

వేములవాడలో 2కే రన్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ రమణారావు

వేములవాడ, ఫిబ్రవరి 4: క్యాన్సర్ డేను పురస్కరించుకొని ఆదివారం పట్టణంలో యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. ప్రముఖ నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ రమణారావు జెండా ఊపి 2కే రన్‌ను ప్రారంభించి, మాట్లాడారు. క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడానికి, ఏటా ఫిబ్రవరి 4న క్యాన్సర్ డేను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్యాన్సర్‌ణు ముందుగా గుర్తించి చికిత్స అందిస్తే నయం చేయవచ్చని డబ్ల్యూహెచ్‌వో వెల్లడించిందన్నారు. ఇక్కడ యువ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్‌గౌడ్, మార్నింగ్ క్రికెట్ క్లబ్ సభ్యులు బైరి సతీశ్, శ్రీనివాస్, అజయ్, మధు, రాజు, చందు, శివ, ఫౌండేషన్ అభ్యర్థులు వినయ్, సంతోష్ ఉన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి చూపాలి

రేపాకలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ సదన్‌కుమార్

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 4: యువత క్రీడలపై ఆసక్తి చూపాలని సిరిసిల్ల రూరల్ సీఐ సదన్‌కుమార్ సూచించారు. రేపాక గ్రామంలో రెండు రోజులుగా జరుగుతున్న ఉమ్మడి జిల్లా బాలీబాల్, కబడ్డీ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, ఎస్ఐ సుధాకర్, ఎంపీటీసీ కాథ సుమలత, క్రీడాకారులు ఉన్నారు.

శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న బాల్యమిత్రులు

బాల్య మిత్రుడికి సన్మానం

చందుర్తి, ఫిబ్రవరి 4: జిల్లా కోర్టులో పోక్సో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకమైన పెంట శ్రీనివాస్‌ను ఆదివారం బాల్యమిత్రులు ఘనంగా సన్మానించారు. ఇక్కడ మేడికాల అంజయ్య, మరారి దామోదర్, ఉప్పుల మహేశ్, అజీబాబు, అజిత్ పాషా, పోతరాజు రవి, ఎడ్ల వెంకటేశం, కట్ట రాములు, కత్తి రాజుగౌడ్, రవితేజ, మేడిశెట్టి ప్రభాకర్ ఉన్నారు.

సోషల్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థిని ప్రతిభ



మానాలలో అజయ్‌ని సన్మానిస్తున్న గ్రామస్తులు, నాయకులు

రుద్రంగి, ఫిబ్రవరి 4: రాష్ట్ర సాంఘికశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్‌లో మానాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి గుర్రపు అజయ్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఆదివారం అజయ్‌ని గ్రామస్తులు సన్మానించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ అల్లూరి మానస, వీడీసీ చెర్మన్ రవీందర్, నాయకులు జక్కు మోహన్, తూం జలపతి, వంశీ, దిలీప్, లక్ష్మీ నారాయణ, తదితరులు ఉన్నారు.

అయోధ్య రాముడి చిత్రపటాల పంపిణీ

కోనరావుపేట, ఫిబ్రవరి 4: కనగర్తి గ్రామంలో అయోధ్య రాముడి చిత్రపటాలను ఇంటింటా పంపిణీ చేశారు. ఇక్కడ సింగిల్‌విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: కదిరె రజిత-శ్రీనివాస్ దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

విశిష్ట సేవలకు గుర్తింపు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 4: దుమాల గ్రామానికి అందించిన విశిష్ట సేవలకు గానూ ఊరంతా కలిసి మాజీ సర్పంచ్ కదిరె రజిత-శ్రీనివాస్ దంపతులను ఆదివారం గ్రామస్తులు సన్మానించారు. సర్పంచ్‌గా చేసిన సేవలను కొనియాడి శాలువాతో సత్కరించారు. ఇక్కడ వైస్ ఎంపీపీ కదిరె భాస్కర్, తదితరులు ఉన్నారు.

పాలకవర్గ సభ్యులకు సన్మానం

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 4: వేములవాడ మండలం రుద్రవరం మాజీ సర్పంచ్‌తోపాటు పాలకవర్గ సభ్యులను ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణస్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీపీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులను సన్మానించారు. ఇక్కడ నాయకులు కనకయ్య, పరశురాములు, భాస్కర్, ఎల్లయ్య, శ్రీనివాస్, మహేశ్, శ్రీకాంత్, రవీందర్ ఉన్నారు.

వేములవాడ రూరల్ : రుద్రవరంలో జీపీ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న నాయకులు

'సంగీత కచేరి'కి అవకాశమివ్వడం సంతోషకరం

సంగీత కచేరి చేస్తున్న వట్టెం శరణ్య

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 4: వేములవాడ రాజన్న ఆలయంలో అత్యంత వైభవంగా నిర్వహించిన త్యాగరాజ స్వామివారి ఆరాధనోత్సవాల్లో తనకు సంగీత కచేరికి అవకాశం కల్పించిన అధికారులు, ఉత్సవాల ఇన్‌చార్జి రామయ్యశర్మకు వట్టెం శరణ్య కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉత్సవాల్లో సంగీతామృతం కురిపించిన కళాకారులు, సామప్రియ సభ్యులైన నందగిరి సతీందర్, దీవన్నగారి శ్రీదేవి, రాగంపేట విజయశ్రీకి ధన్యవాదాలు చెప్పారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 4: సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలు చూసి మోసపోవద్దని ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా సూచించారు. గత వారంలో జిల్లాలో జరిగిన సైబర్ నేరాల వివరాలను ఆయన వెల్లడించి, అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లకు ఆశ, భయం అనే రెండు అంశాలపైనే నేరాలకు పాల్పడుతున్నారన్నారు. లోన్‌యాప్, లాటరీ, పార్ట్‌టైమ్ జాబ్, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పింక్ వాట్సాప్ పేరుతో మెసేజ్‌లు రాగానే ఆశపడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మనం ఫోన్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, మీ ప్రమేయం లేకుండా ఓటీపీ వస్తే దాన్ని ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సామాజిక మాధ్యమాలు, సోషల్ మీడియాలో పూర్తి వ్యక్తిగత సమాచారం అందుబాటులో ఉంచవద్దని తెలిపారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930కి కాల్ చేస్తే పోగొట్టుకున్న నగదు తిరిగి పొందే అవకాశం ఉందన్నారు.